
APTEL/26/A4269

# అనంత సూర్య

www.ananthasurya.com తెలుగువార్త

ప్రచురణ : అనంతపురం / శ్రీ సత్యసాయి ఎడిటర్ : సి హరికృష్ణ సోమ వారం 22, జూన్ 2026 సంపుటి: 01 సంచిక :26 పేజీలు : 04 వెల: 2-00/-



## ప్రతి ఒక్కరి జీవితంలో యోగ ఉండాలి మోదీ

- కోల్‌కతాలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం
- రెడ్ రోడ్‌పై వేలాదిమందితో యోగాభ్యాసం
- ఆరోగ్యవంతమైన వృద్ధాప్యమే ఈ ఏడాది ప్రధానాంశం

కోల్‌కతా,జూన్ 21 అనంత సూర్య అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా కోల్‌కతాలో నిర్వహించిన భారీ యోగ కార్యక్రమం విశేషంగా ఆకట్టుకుందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. నగరంలోని రెడ్ రోడ్‌పై నిర్వహించిన ఈ కార్యక్రమంలో సమాజంలోని వివిధ వర్గాలకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారని తెలిపారు. ప్రతి ఒక్కరి జీవితంలో యోగకు స్థానం ఉండాలనే ముఖ్యమైన సందేశాన్ని ఈ కార్యక్రమం ద్వారా అందించామని చెప్పారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమంలో వేలాది మంది ఒకే వేదికపై యోగాసనాలు సాధించారు. విద్యార్థులు, యువత, మహిళలు, వృద్ధులు, వివిధ రంగాల ప్రతినిధులు పాల్గొని యోగ ప్రాముఖ్యతను చాటిచెప్పారు. కోల్‌కతా నగరం యోగ చైతన్యంతో కళకళలాడిందని నిర్వాహకులు తెలిపారు.ఈ ఏడాది యోగా దినోత్సవానికి “ఆరోగ్యవంతమైన వృద్ధాప్యానికి యోగ” అనే ప్రధాన అంశాన్ని ఎంచుకున్నట్లు మోదీ పేర్కొన్నారు. వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ యోగ సాధన చేయడం ద్వారా ఆరోగ్యంగా, చురుకుగా జీవించవచ్చనే సందేశాన్ని ప్రపంచానికి అందించడమే దీని ఉద్దేశమని తెలిపారు. యోగ కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాదని, అది మనసు, శరీరం, ఆత్మ మధ్య సమతుల్యతను నెలకొల్పే జీవన విధానమని ప్రధాని పేర్కొన్నారు. నిత్య జీవితంలో యోగను భాగం చేసుకోవడం ద్వారా ఒత్తిడిని తగ్గించుకోవడంతో పాటు ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవరచుకోవచ్చని చెప్పారు.

## యోగ నా జీవితానికి దిశానిర్దేశం చేసింది: పవన్ కల్యాణ్



- అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా సందేశం
- స్పష్టత, పరిపక్వతను అందించిన యోగా
- యోగాను జీవనశైలిలో భాగం చేసుకోవాలని పిలుపు

అమరావతి, జూన్ 21 అనంత సూర్య అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ యోగాతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. యోగా తన జీవితాన్ని ప్రభావితం చేసిన అత్యంత విలువైన సాధనమని పేర్కొంటూ సామాజిక మాధ్యమ వేదిక ‘ఎక్స్’లో ప్రత్యేక సందేశాన్ని పంచుకున్నారు. యోగా తనకు లోతైన ఆలోచన, మానసిక ప్రశాంతత, జీవితంపై స్పష్టమైన అవగాహనను అందించిందని తెలిపారు. భారతీయ నాగరికతలో యోగా విడదీయరాని భాగమని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ప్రపంచానికి భారత్ అందించిన గొప్ప ఆధ్యాత్మిక సంపదల్లో యోగా ఒకటని అన్నారు. శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక స్పష్టత, అంతర్గత సమతుల్యతను పెంపొందించడంలో యోగా కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. ప్రతి ఒక్కరూ యోగాను తమ రోజువారీ జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు.చిన్న వయసులోనే తాను యోగా సాధన ప్రారంభించానని పవన్ కల్యాణ్ గుర్తు చేసుకున్నారు. జీవితంలో అనేక ప్రశ్నలు, సందేహాలతో సతమతమవుతున్న సమయంలో యోగా తనకు సరైన మార్గదర్శకత్వం ఇచ్చిందన్నారు. కేవలం సమాధానాలనే కాకుండా జీవితాన్ని అర్థం చేసుకునే పరిపక్వతను, నిర్ణయాలు తీసుకునే స్పష్టతను కూడా యోగా ప్రసాదించిందని తెలిపారు. క్రియ యోగ, అష్టాంగ యోగ, సుదర్శన క్రియ వంటి యోగా విధానాలు ఇప్పటికీ తన దినచర్యలో భాగంగా కొనసాగుతున్నాయని చెప్పారు..



## నాన్నే జీవితానికి తొలి ఆదర్శం: అనిత

- ఫాదర్స్ డే సందర్భంగా హోంమంత్రి సందేశం
- తండ్రి త్యాగాలు వెలకట్టలేనివని వ్యాఖ్య
- ప్రతి విజయానికి వెనుక నాన్న ప్రోత్సాహమేనన్న అనిత

అమరావతి, జూన్ 21 అనంత సూర్య ఫాదర్స్ డే సందర్భంగా రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత తండ్రి గొప్పతనాన్ని గుర్తుచేసుకుంటూ హృదయపూర్వక సందేశాన్ని పంచుకున్నారు. మన కలలకు రెక్కలు తొడగడం కోసం తన జీవితాన్ని అంకితం చేసే వ్యక్తి తండ్రి అని పేర్కొంటూ ఆయన పాత్రను కొనియాడారు. తన రెక్కల కష్టాన్ని ధారపోసి పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దే నిఖార్సైన వ్యక్తిత్వం తండ్రిదేనని అనిత అన్నారు.కుటుంబం కోసం ఎన్నో కష్టాలను భరిస్తూ, పిల్లల విజయాల కోసం నిరంతరం శ్రమించే ప్రతి తండ్రికి ఫాదర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు.

## మోదీ పాలన విజయాలను వివరించిన పురందేశ్వరి

- గోదావరి గ్లోబల్ యూనివర్సిటీలో ప్రత్యేక సమావేశం
- అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన
- వికసిత భారత్ లక్ష్యాలపై చర్చ




రాజమహేంద్రవరం, జూన్ 21 అనంత సూర్య రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ (జీజీయూ), జీఐఈటీ ఛాన్సలర్ కేవీవీ సత్యనారాయణరాజుతో పాటు యాజమాన్య బోర్డు డైరెక్టర్లు, అధ్యాపక సిబ్బందిని కలిసి కేంద్ర ప్రభుత్వం గత 12 ఏళ్లలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా అమలవుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల గురించి పురందేశ్వరి వివరించారు. పేదల సంక్షేమం, మౌలిక వసతుల కల్పన, మహిళా సాధికారత, యువతకు అవకాశాల విస్తరణ వంటి అంశాల్లో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలను ప్రస్తావించారు. దేశ రక్షణ రంగంలో సాధించిన పురోగతి, స్వదేశీ ఉత్పత్తులకు ప్రోత్సాహం, అంతర్జాతీయ స్థాయిలో భారత ప్రతిష్ఠ పెరగడం వంటి అంశాలపై కూడా ఆమె చర్చించారు. ప్రపంచ ఆర్థిక సవాళ్ల మధ్య కూడా భారతదేశం స్థిరమైన వృద్ధిని కొనసాగిస్తోందని పేర్కొన్నారు.

వికసిత భారత్ లక్ష్య సాధనకు విద్య, సాంకేతికత, పారిశ్రామిక రంగాల అభివృద్ధి కీలకమని పురందేశ్వరి అన్నారు. యువత నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల పెంపు, డిజిటల్ సేవల విస్తరణ ద్వారా దేశం వేగంగా అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోందని తెలిపారు. సమావేశంలో పాల్గొన్న ప్రముఖులు మోదీ నాయకత్వంలో దేశం పలు రంగాల్లో సాధిస్తున్న పురోగతిని ప్రస్తావించినట్లు పురందేశ్వరి తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం, మౌలిక వసతుల రంగాల్లో జరిగిన మార్పులు దేశ ప్రగతికి దోహదపడుతున్నాయని అభిప్రాయాలు వ్యక్తమైనట్లు పేర్కొన్నారు. దేశ నిర్మాణంలో విద్యాసంస్థల పాత్ర ఎంతో కీలకమని పురందేశ్వరి అన్నారు. యువతలో జాతీయ చైతన్యం, నాయకత్వ లక్షణాలు పెంపొందించడం ద్వారా వికసిత భారత్ లక్ష్యాన్ని సాధించవచ్చని పేర్కొన్నారు. సమావేశంలో విశ్వవిద్యాలయ ప్రతినిధులు, అధ్యాపకులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

అనంతపురం,జూన్ 21 అనంత సూర్య ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటికి త్వరితగతిన పరిష్కారం చూపడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. ఆదివారం అనంతపురంలోని రామ్‌నగర్‌లో ఉన్న తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన “ప్రజా దర్బార్” కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి అర్జీని మంత్రి స్వయంగా పరిశీలిస్తూ బాధితుల సమస్యలను శ్రద్ధగా ఆలకించారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకుని సంబంధిత అధికారులతో నేరుగా మాట్లాడారు. వినతులపై వెంటనే స్పందించిన మంత్రి, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న అంశాలను ప్రాధాన్యతగా తీసుకుని త్వరగా పరిష్కరించాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా శాఖల మధ్య సమన్వయంతో పనిచేయాలని అధికారులకు చెప్పారు.ఈ సందర్భంగా మాట్లాడిన పయ్యావుల కేశవ్, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ప్రతి సమస్యను బాధ్యతగా తీసుకుని పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా పరిపాలన సాగుతుందని పేర్కొన్నారు. ప్రజలతో నేరుగా మమేకమవడం ద్వారా వాస్తవ పరిస్థితులను తెలుసుకునే అవకాశం లభిస్తోందని మంత్రి తెలిపారు. ప్రజల సమస్యలను కార్యాలయాల్లో కాకుండా వారి మధ్యకు వెళ్లి తెలుసుకోవడం వల్ల పరిష్కార ప్రక్రియ మరింత వేగవంతం అవుతుందని అభిప్రాయపడ్డారు.

# భాష్యం విద్యాసంస్థల్లో అంతర్జాతీయ యోగా వేడుకలు




అనంతపురం, జూన్ 21, అనంత సూర్య : అనంతపురం నగరంలో హౌసింగ్ బోర్డ్ నందు గల భాష్యం పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం, ఫాదర్స్ డే ని విద్యార్థులు ఉపాధ్యాయులు, సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ బాలకృష్ణ మాట్లాడుతూ.. విద్యార్థులకు యోగా ఆసనాలు ప్రాణాయామాలు నిర్వహించి యోగా వల్ల కలిగే శారీరక మానసిక ఆరోగ్య ప్రయోజనాల గురించి అవగాహన కల్పించారు. యోగా ద్వారా ఏకాగ్రత పెరగడంతో పాటు ఒత్తిడి తగ్గి ఆరోగ్యకరమైన జీవనశైల్ని అలవర్చుకోవచ్చునని తెలిపారు. సమయం యోగాకు కేటాయించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. భాష్యం పాఠశాలలో ధ్యానం, యోగాకు ప్రత్యేకంగా శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. తల్లిదండ్రుల పట్ల గౌరవం, కృతజ్ఞత భావం ప్రతి విద్యార్థిలో ఉండాలని, వారి ఆశయాలను నెరవేర్చేలా కృషి చేయాలని సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులకు పాటల పోటీలను నిర్వహించి అందులో విజేతలైన తండ్రులకు మెడల్స్ ను ట్రోఫీలను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో భాష్యం విద్యాసంస్థల చైర్మన్ రామకృష్ణ, వైస్ చైర్మన్ హనుమంతరావు, మేనేజింగ్ డైరెక్టర్ సాకేత్ రామ్, అనంతపురం జిల్లా జెడ్ ఈవో రవివర్మ, ప్రిన్సిపల్ బాలకృష్ణ, హెచ్ఎం, సిబ్బంది, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నషా ముక్త్ భారత్ అభియాన్ సప్తా పోస్టర్ల విడుదల




అనంతపురం, జూన్ 21 అనంత సూర్య : 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగాంధ్ర - 2026 కార్యక్రమంలో భాగంగా ఆదివారం అనంతపురం నగరంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో భారత ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నషా ముక్త్ భారత్ అభియాన్ సప్తా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా ఎస్పీ పి.జగదీష్, అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, ఏపీ వీర శైవ లింగాయత్ వెల్ఫేర్ డెవలప్మెంట్ ఛైర్మన్ స్వప్న, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కొండన్న, దూదేకుల ఫెడరేషన్ డైరెక్టర్ ఇమామ్ హుస్సేన్, మార్కెట్ యార్డు ఛైర్ పర్సన్ బల్లాపల్లవి, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు జి.అర్చన, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞ చేయించి, అనంతరం నషా ముక్త్ భారత్ అభియాన్ సప్తా పోస్టర్లను జిల్లా కలెక్టర్, అర్బన్ ఎమ్మెల్యే, జిల్లా ఎస్పీ, జాయింట్ కలెక్టర్, తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో మానసిక, శారీరక సమస్యలకు పరిష్కారం లభిస్తుంది

- అంతర్జాతీయ యోగ దినోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి
- కలెక్టర్, ఎస్పీలతో కలిసి యోగాంధ్ర-2026లో పాల్గొన్న ఎమ్మెల్యే
- యోగాలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చిన ఎమ్మెల్యే



అనంతపురం, జూన్ 21 అనంత సూర్య :యోగాతో అనేక మానసిక, శారీరక సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన యోగాంధ్ర-2026 కార్యక్రమంలో ఆయన



పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా ఎస్పీ పి.జగదీష్, జిల్లా అధికారులు, టీడీపీ నాయకులు, కార్పొరేషన్ డైరెక్టర్లు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యోగా మాస్టర్లు అందరిచేత యోగాసనాలు వేయించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆసనాలు వేస్తూ ఉల్లాసంగా గడిపారు. గత నెల రోజుల నుంచి గ్రామ, మండల, జిల్లా స్థాయిలో యోగాంధ్రపై పలు పోటీలు నిర్వహించగా అందులో గెలుపొందిన సుమారు 50 మందికి వె-ుమెంటోలు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. దేశ ప్రధానిగా మోదీ వచ్చిన తర్వాత యోగా విశిష్టతను అందరూ తెలుసుకుంటున్నారన్నారు. గతంలో యోగా అంటే తెలిసేది కాదని ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఈ కార్యక్రమాన్ని ఒక ప్రక్రియగా తీసుకొచ్చి... యోగాని ఒక భాగంగా చేశారన్నారు. ప్రతి రోజు క్రమం తప్పకుండా యోగా చేస్తే మానసిక, శారీరక, ఇతర రకాల సమస్యలన్నీ దూ-రమవుతాయన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఇంతకుముందు విశాఖపట్నంలో 5 లక్షల మందితో యోగా కార్యక్రమంపై అవగాహన కల్పించడం జరిగిందని, అప్పటినుంచి ప్రతి ఇంట్లోనూ యోగా భాగస్వామ్యం అయిందన్నారు. మన ఆరోగ్య రక్షణ కోసం ప్రతి ఒక్కరూ యోగాను దైనందిన కార్యక్రమంగా తీసుకోవాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు.

# పలువురిని పరామర్శించిన మాజీమంత్రి ఉషశ్రీ చరణ్



హిందూపురం, జూన్ 21 అనంత సూర్య : మంత్రి, శ్రీ సత్యసాయి జిల్లా వైఎ-స్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి ఉషశ్రీ చరణ్ ఆదివారం హిందూపురం పట్టణంలోని పలు ఆసుపత్రులను సందర్శించి చికిత్స పొందుతున్న పలువురిని పరామర్శించారు. ముందుగా హిందూపురంలోని తేజ హాస్పిటల్‌లో గాయం కారణంగా చికిత్స పొందుతున్న పరిగి మండల ఎంపీపీ ప్రభాకర్‌ను కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యులతో మాట్లాడి అందుతున్న చికిత్స వివరాలను తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం అమర్నాథ్ రెడ్డి హాస్పిటల్‌కు వెళ్లి, ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న పాత్రగానిపల్లి గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త తలారి ఓబయ్యను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. తదుపరి హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న పాత్రగానిపల్లి గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు చిక్కేగౌడ అత్తగారిని పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని, మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ఉషశ్రీ చరణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. నాయకురాలు స్వయంగా ఆసుపత్రులకు వచ్చి పరామర్శించడం తమకు ఎంతో ధైర్యాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు.

# మాధవరాయుని సన్నిధిలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



గోరంట్ల, జూన్ 21అనంత సూర్య : అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పు-రస్కరించుకొని గోరంట్ల పట్టణంలో శనివారం ఘనంగా యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. వాసవి మహల్ నుంచి శ్రీ మాధవరాయస్వామి దేవ-స్థానం వరకు భారీ అవగాహన ర్యాలీ నిర్వహించి, అనంతరం దేవస్థానం ప్రాంగణంలో యోగా సాధన కార్యక్రమాన్ని చేపట్టారు. సిద్ధ సమాధి యోగా, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ శ్రీ సత్యసాయి జిల్లా శాఖ ఆధ్వర్యంలో, స్థానిక ప్రభుత్వ అధికారుల సహకారం మరియు పర్యవేక్షణలో యోగాంధ్ర కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ ప్రతినిధులు, యోగా సాధకులు, విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని యోగా ప్రాధాన్యతను చాటిచెప్పారు. ఈ కార్యక్రమానికి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ శ్రీ సత్యసాయి జిల్లా శాఖ చైర్మన్ జి.ఎం. సురేష్, రెడ్ క్రాస్ జిల్లా శాఖ వైస్ చైర్మన్, ప్రిన్సిపాల్ పి. భక్తవత్సలం, గోరంట్ల మండల అభివృద్ధి అధికారి కమలాబాయి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యోగా భారతీయ సంస్కృతి ప్రపంచానికి అందించిన అమూల్యమైన వరమని, ఆరోగ్యకరమైన జీవనశైలికి యోగా ఉత్తమ సాధనమని పేర్కొన్నారు. నేటి ఒత్తిడితో కూడిన జీవన విధానంలో శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యాన్ని పెంపొందించడంలో యోగా కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. గోరంట్ల సిద్ధ సమాధి యోగా గురువు సురేష్ యోగా విశిష్టత, ఆరోగ్య ప్రయోజనాలను వివరిస్తూ పాల్గొన్న వారితో యోగా సాధన చేయించారు. అలాగే విశిష్ట సేవలు అందిస్తున్న యోగా మాస్టర్లను ఘనంగా సన్మానించి వారి సేవలను అభినందించారు. "ఆరోగ్యవంతమైన వ్యక్తి -- ఆరోగ్యవంతమైన సమాజం -- ఆరోగ్యవంతమైన ఆంధ్రప్రదేశ్" లక్ష్య సాధనకు ప్రతి ఒక్కరూ యోగాను దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సభ్యులు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వివిధ రంగాల ప్రతినిధులు మరియు స్థానిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సజావుగా నీట్ పునఃపరీక్ష

## జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్




అనంతపురం, జూన్ 21 అనంత సూర్య :జిల్లాలో సజావుగా నీట్ పునఃపరీక్ష నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. ఆదివారం అనంతపురం నగరంలోని శ్రీ సాయిబాబా నేషనల్ డిగ్రీ కాలేజ్ లో, నగరంలోని ఎన్టీఆర్ సర్కిల్ (ఆర్ట్స్ కాలేజ్) వద్దనున్న గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ ఫర్ బాయ్స్, నగరంలోని ఆర్టీవో ఆఫీస్ వద్దనున్న కేఎస్ఎన్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్, నగరంలోని జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ అనంతపురం కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, జేఎన్టీయూ ఏ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ( అటోన-మస్), నగరంలోని ఇంజనీరింగ్ కాలేజీ రోడ్లో ఉన్న గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజ్ లలో జరుగుతున్న నీట్ పునఃపరీక్షను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. నీట్ పునఃపరీక్షను ఎటువంటి ఇబ్బంది లేకుండా సి.ఆర్.పి.ఎఫ్ సపోర్టుతోనే ప్రశ్నాపత్రాలను షిఫ్ట్ చేయడం జరిగిందన్నారు. నగరంలోనే ఐదు కళాశాలల్లో జరుగుతున్న నీట్ పునఃపరీక్షను పరిశీలించడం జరిగిందని, ఎక్కడా ఇబ్బంది లేకుండా నీట్ పునఃపరీక్షను నిర్వహించడం జరుగుతోందన్నారు. ప్రతి లొకేషన్ లోనూ అనౌన్స్మెంట్ చేస్తున్నామని, కటాఫ్ టైం ఒక సెకండ్ దాటినా కూడా ఎవరిని అనుమతించడానికి వీలులేదని, అది కూడా అందరికీ చెప్పడం జరిగిందని, దీనిపై అనౌన్స్మెంట్ కూడా చేస-్తున్నామని, కటాఫ్ టైం కు అయిదు నిమిషాలు ముందు నుంచి ప్రతి నిమిషం అనౌన్స్మెంట్ చేపిస్తున్నామన్నారు. పరీక్ష కేంద్రాల చుట్టుపక్కన జిరాక్స్ కేంద్రాలను మూసివేయడం జరిగిందని, సెక్షన్ 144 అమలు చేస్తున్నామని, ఈ చుట్టుపక్కల ఎవరూ కలిసి ఉ ఒడడానికి వీలులేదన్నారు. ఎటువంటి ఇబ్బంది రావడానికి వీలు లేకుండా పగడ్బందీగా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. పరీక్ష సమయం అయిపోయిన తర్వాత స్క్రైబ్స్ కి అదనంగా సమయం ఉంటుందని, పరీక్ష పూర్తి అయ్యాక డిపార్ట్మెంట్ ద్వారా ప్రశ్నాపత్రంలను తరలించడం జరుగుతుందని తెలిపారు. అనంతపురం నగరంలో 7 కేంద్రాల్లో, గుత్తి పట్టణంలో 2 కేంద్రాల్లో నీట్ పునఃపరీక్ష నిర్వహించగా, జిల్లాలో మొత్తం 9 కేంద్రాల్లో 3,960 మందికి గాను, 3,508 మంది హాజరుకాగా, 452 మంది గైర్హాజరు అవ్వగా, 88.58 శాతం మంది పరీక్షకు హాజరయ్యారు. ప్రతి లొకేషన్ లోనూ అనౌ-న్స్మెంట్ చేస్తున్నామని, కటాఫ్ టైం ఒక సెకండ్ దాటినా కూడా ఎవరిని అనుమతించడానికి వీలులేదని, అది కూడా అందరికీ చెప్పడం జరిగిందని, దీనిపై అనౌన్స్మెంట్ కూడా చేస్తున్నామని, కటాఫ్ టైం కు అయిదు నిమిషాలు ముందు నుంచి

ప్రతి నిమిషం అనౌన్స్మెంట్ చేపిస్తున్నామన్నారు. పరీక్ష కేంద్రాల చుట్టుపక్కన జిరాక్స్ కేంద్రాలను మూసివేయడం జరిగిందని, సెక్షన్ 144 అమలు చేస్తున్నామని, ఈ చుట్టుపక్కల ఎవరూ కలిసి ఉ ఒడడానికి వీలులేదన్నారు. ఎటువంటి ఇబ్బంది రావడానికి వీలు లేకుండా పగడ్బందీగా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. పరీక్ష సమయం అయిపోయిన తర్వాత స్క్రైబ్స్ కి అదనంగా సమయం ఉంటుందని, పరీక్ష పూర్తి అయ్యాక డిపార్ట్మెంట్ ద్వారా ప్రశ్నాపత్రంలను తరలించడం జరుగుతుందని తెలిపారు. అనంతపురం నగరంలో 7 కేంద్రాల్లో, గుత్తి పట్టణంలో 2 కేంద్రాల్లో నీట్ పునఃపరీక్ష నిర్వహించగా, జిల్లాలో మొత్తం 9 కేంద్రాల్లో 3,960 మందికి గాను, 3,508 మంది హాజరుకాగా, 452 మంది గైర్హాజరు అవ్వగా, 88.58 శాతం మంది పరీక్షకు హాజరయ్యారు.

# వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాషా, రాష్ట్ర కార్యదర్శి పూల శ్రీనివాసుల రెడ్డి

**నూతన వధూవరులను ఆశీర్వదించిన వైఎస్సార్సీపీ నాయకులు**

నల్లచెరువ జూన్ 21 అనంత సూర్య కదిరి పట్టణంలోని కోనేరు సమీపంలోని ఆకాష్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం నిర్వహించిన యనమల గిరిజమ్మ, యనమల రాజశేఖర్ నాయుడు దంపతుల కుమారుడు పూర్ణచంద్ర నాయుడు, కీర్తనల వివాహ వేడుకకు పలువు-రు ప్రముఖులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కదిరి మాజీ శాసనసభ్యులు, మాజీ ప్రభుత్వ విప్, ఏపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడు అత్తార్ చాంద్ బాషా, వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి పూల శ్రీనివాసుల రెడ్డి వివాహ కార్యక్రమంలో పాల్గొని వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నల్లచెరువు మండలానికి చెందిన వైఎస్సార్సీపీ నాయకులు దశరథ నాయుడు, ముతవల్లి ఇమాంసాబ్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, బంధుమిత్రులు తదితరులు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. వివాహ వేడుక కుటుంబ సభ్యులు, అతిథుల సమక్షంలో ఆనందోత్సాహాల మధ్య ఘనంగా







జరిగింది. ఈ కార్యక్రమంలో నల్లచెరువు మండలానికి చెందిన వైఎస్సార్సీపీ నాయకులు దశరథ నాయుడు, ముతవల్లి ఇమాంసాబ్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, బంధుమిత్రులు తదితరులు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. వివాహ వేడుక కుటుంబ సభ్యులు, అతిథుల సమక్షంలో ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరిగింది.

# వేంపల్లి శ్రీనివాస స్కూల్‌పై సమగ్ర విచారణకు డిమాండ్




**సోమవారం ఆర్జేడీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తాం ఆర్ఎస్‌యూ రాష్ట్ర కమిటీ సభ్యుడు గురు మోహన్**

కడప జూన్ 21 అనంత సూర్య వేంపల్లి పట్టణంలోని శ్రీనివాస ఇంగ్లీష్ మీడియం పా-ఠశాలపై సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ (ఆర్ఎస్‌యూ) డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం ఆర్జేడీ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆర్ఎస్‌యూ రాష్ట్ర కమిటీ సభ్యుడు గురు మోహన్ తెలిపారు. శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వేంపల్లిలోని శ్రీనివాస ఇంగ్లీష్ మీడియం పా-ఠశాలకు ఒక ప్రాంతంలో అనుమతులు ఉండగా, మరో ప్రాంతంలో మూడు అంతస్తుల భవనంలో పాఠశాలను నిర్వహిస్తున్నారని ఆరోపించారు. అలాగే, సంబంధిత ఫైర్ ఎన్ఓసీ లేకుండానే విద్యాసంస్థను నిర్వహించడం ఆందోళనకర విష-యమన్నారు. పాఠశాలలో పాఠ్యపుస్తకాల విక్రయ విధానంపై కూడా ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. విద్యాశాఖ నుంచి అనుమతి లేకపోయినా హాస్టల్ నిర్వహిస్తున్నట్లు చెబుతూ విద్యార్థుల నుంచి వేలాది రూపాయలు ఫీజుల రూపంలో వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా 20 నుంచి 30 కిలోమీటర్ల దూరం నుంచి విద్యార్థులను బస్సుల ద్వారా తీసుకువస్తూ వారి భద్రతతో రాజీ పడుతున్నారని పేర్కొన్నారు. అలాగే పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల అర్హతలపై కూడా సంబంధిత అధికారులు విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని ఆర్ఎస్‌యూ తరఫున కోరుతున్నామని గురు మోహన్ తెలిపారు. గత కొద్ది రోజులుగా ఈ అంశంపై పోరాటాలు చేస-్తున్నప్పటికీ అధికారులు స్పందించడం లేదని ఆయన విమర్శించారు. ఈ నేపథ్యంలో సోమవారం ఆర్జేడీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్‌యూ నాయకులు వంశీ, రాఘవ, మణి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ ఆరోపణలు ఆర్ఎస్‌యూ నాయకులు చేసినవే. సంబంధిత పాఠశాల యాజమాన్యం లేదా అధికారుల స్పందన అందుబాటులోకి వస్తే ప్రచురించాల్సి ఉంది.

# యోగా డే సందర్భంగా ఎల్ఐసి ఆవరణలో యోగా శిబిరం

**జీవితంలో సమతుల్యత కోసం యోగా అవ-సరం ఎల్ఐసి ఎస్‌డీఎం దుర్గాప్రసాద్**



కడప జూన్ 21 అనంత సూర్య అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని కడపలోని ఎల్ఐసి ఆవరణలో ఆదివారం యోగా శిబిరం నిర్వహించారు. యోగా శరీరానికి బలాన్ని, మనసుకు ప్రశాంతతను, జీవితానికి సమతుల్యతను అందిస్తుందని ఎల్ఐసి సీనియర్ డివిజనల్ మేనేజర్ ఎంవికెఎస్ దుర్గాప్రసాద్ పేర్కొన్నారు. యోగా శిబిరాన్ని ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ, యోగా అంటే శరీరం, మనసు, చైతన్యాల సమన్వయమని అన్నారు. ప్రతి ఒక్కరూ రోజువారీ జీవితంలో యోగాను భాగం చేసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకోవచ్చని సూచించారు. ప్రముఖ యోగా నిపుణుడు నాగెళ్ల మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, యోగ సాధనలో ఆసనాలు, ప్రాణాయామం, ధ్యానం అత్యంత ముఖ్యమైన అంశాలని వివరించారు. సుమారు గంటన్నర పాటు ఉద్యోగులకు వివిధ యోగా ఆసనాలు, శ్వాస సంబంధిత వ్యాయామాలు, ధ్యాన విధానాలపై ప్రాథమిక శిక్షణ అందించారు. యోగా సాధనను నిపుణుల పర్యవేక్షణలో చేపట్టడం శ్రేయస్కరమని ఆయన సూచించారు. అనంతరం నాగెళ్ల మధు-సూదన్ రెడ్డిని ఎల్ఐసి యాజమాన్యం ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ బి. వెంకటేశ్వర రెడ్డి, మేనేజర్లు శ్రీనివాస్ శర్మ, అఖిలాండేశ్వరి, సాల్మన్ రాజు, మధు, ఇబ్రహీం, యూనియన్ నాయకులు రఘునాథరెడ్డి, శ్రీకృష్ణ, వసుప్రద, తిరుపతయ్య, చిన్నయ్య, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. యోగా శిబిరం ఉద్యోగుల్లో ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందించేలా విజయవంతంగా సాగిందియోగా శిబిరాన్ని ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ, యోగా అంటే శరీరం, మనసు, చైతన్యాల సమన్వయమని అన్నారు. ప్రతి ఒక్కరూ రోజువారీ జీవితంలో యోగాను భాగం చేసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకోవచ్చని సూచించారు. ప్రముఖ యోగా నిపుణుడు నాగెళ్ల మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, యోగ సాధనలో ఆసనాలు, ప్రాణాయామం, ధ్యానం అత్యంత ముఖ్యమైన అంశాలని వివరించారు. సుమారు గంటన్నర పాటు ఉద్యోగులకు వివిధ యోగా ఆసనాలు, శ్వాస సంబంధిత వ్యాయామాలు, ధ్యాన విధానాలపై ప్రాథమిక శిక్షణ అందించారు. యోగా సాధనను నిపుణుల పర్యవేక్షణలో చేపట్టడం శ్రేయస్కరమని ఆయన సూచించారు. అనంతరం నాగెళ్ల మధు-సూదన్ రెడ్డిని ఎల్ఐసి యాజమాన్యం ఘనంగా సన్మానించింది.

# వంగవీటి ఆశ కిరణ్ మహాసభ విజయవంతానికి సమష్టిగా కృషి చేయాలి



**పులివెందుల రాణి తోపులో వంగవీటి రాధా-రంగ మిత్రమండలి కీలక సమావేశం**

పులివెందుల జూన్ 21 అనంత సూర్య వంగవీటి రాధా-రంగ మిత్రమండలి జిల్లా స్థాయి మహాసభ ఏర్పాట్లపై పులివెందుల పట్టణంలోని రాణి తోపులో శనివారం కీలక సమావేశం నిర్వహించారు. వంగవీటి రాధా-రంగ మిత్రమండలి అధ్యక్షురాలు వంగవీటి ఆశ కిరణ్ వైఎస్సార్ కడప జిల్లాకు రానున్న నేపథ్యంలో, రాయలసీమ జోనల్ కన్వీనర్ బాలం సుబ్బరాయుడు, జోనల్ సెక్రటరీ నక్కా సునీల్ చంద్ర ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు దొంతు మురళి మోహన్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా దొంతు మురళి మోహన్ మాట్లాడుతూ, జిల్లాలో నిర్వహించనున్న మహాసభకు వంగవీటి ఆశ కిరణ్ ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. మహాసభలో రాయలసీమ, జిల్లా స్థాయి నూతన కమిటీలను ప్రకటించే అవకాశం ఉందన్నారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని పేర్కొన్నారు. మహాసభను విజయవంతం చేయడం ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యత అని ఆయన అన్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలు, మండలాల పరిధిలో ఉన్న సభ్యులు, అభిమానులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొనేలా ఇన్‌చార్జిలు చర్యలు తీసుకోవాలని సూచించారు. సంస్థను భవిష్యత్తులో మరింత బలోపేతం చేసేందుకు అందరూ సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాయలసీమ జోనల్ కన్వీనర్ బాలం సుబ్బరాయుడు, జోనల్ సెక్రటరీ నక్కా సునీల్ చంద్ర, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు అప్పలపట్ల విద్యాతమ్మ, జిల్లా యూత్ లీడర్ నసం నాగేంద్ర, అనంతపురం జిల్లా ఇన్‌చార్జ్ బందారు

# శిల్పారామంలో చిన్నారుల కోలాట నృత్యాలు ప్రేక్షకులను అలరించాయి



**సాయి కోలాటం బృందం ప్రదర్శనకు కరతాళ ధ్వనులతో అభినందనలు**

పులివెందుల జూన్ 21 అనంత సూర్య పులివెందుల శిల్పారామంలో నిర్వహించిన వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం ఆకట్టుకున్నాయి. శనివారం సాయంత్రం నిర్వహించిన ఈ కార్యక్రమంలో పులివెందుల పార్నపల్లి రోడ్డులోని మొదటి సాయిబాబా ఆలయానికి చెందిన సాయి కోలాటం బృందం కోలాట ప్రదర్శనతో ప్రేక్షకులను అలరించింది. మాస్టర్ శ్రీ మల్లికార్జున ఆధ్వర్యంలో విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. "బుజ్జి బుజ్జి గణపయ్య", "శివరాత్రి", "అయోధ్య రఘురామ", "పౌర్ణమి మల్లెపూల పల్లకిలో" తదితర భక్తి, జానపద గీతాలకు చిన్నారులు అద్భుతమైన నృత్య ప్రదర్శనలు అందించి ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. చిన్నారుల ప్రతిభకు ముగ్ధులైన ప్రేక్షకులు కరతాళ ధ్వనులతో వారిని అభినందించి ప్రోత్సహించారు. విద్యార్థుల ఉత్సాహభరితమైన ప్రదర్శనలతో శిల్పారామం ప్రాంగణమంతా సందడిగా మారింది. ఈ కార్యక్రమాన్ని శిల్పారామం సాంస్కృతిక పరిపాలన అధికారి టి. విశ్వనాథరెడ్డి, పరిపాలన అధికారి బి. సుధాకర్ పర్యవేక్షించారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు బి. సుబ్బారావు, ఎం. ఇస్మాయిల్‌తో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. శిల్పారామం వేదికగా ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా చిన్నారుల్లో కళల పట్ల ఆసక్తిని పెంపొందించడంతో పాటు వారి ప్రతిభను వెలికితీసేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించడంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# సానేవారిపల్లెలో దేవాలయ భూమి కబ్జా యత్నం విఫలం

**అక్రమ కంచె తొలగింపు ఎమ్మార్వో మహేశ్వరరెడ్డి కఠిన చర్యలు**

ముదిగుబ్బ జూన్ 21 అనంత సూర్య ముదిగుబ్బ మండలం సానేవారిపల్లి గ్రామంలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయానికి చెందిన భూమిని అక్రమంగా ఆక్రమించేందుకు జరిగిన ప్రయత్నాన్ని అధికారులు అడ్డుకున్నారు. గ్రామస్థుల ఫిర్యాదు మేరకు స్పందించిన ఎమ్మార్వో మహేశ్వరరెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. దేవాలయ ఆస్తిపై అక్రమంగా ఏర్పాటు చేసిన కంచెను వెంటనే తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దేవాలయ భూమిని పరిరక్షించడంతో పాటు భవిష్యత్తులో ఇలాంటి ఆక్రమణలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజా ఆస్తులు, ధార్మిక సంస్థల భూముల పరిరక్షణ విషయంలో ప్రభుత్వం రాజీ పడదని ఎమ్మార్వో మహేశ్వరరెడ్డి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజా అవసరాలపై కూడా ఆయన ప్రత్యేక దృష్టి సారించారు. గ్రామ స్మశానవాటికకు సంబంధించిన స్థలాన్ని పరిశీలించడంతో పాటు ఇంటి స్థలాల సమస్యలపై గ్రామస్థులతో మాట్లాడి వివరాలు సేకరించారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని, గ్రామ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని ఎమ్మార్వో హామీ ఇచ్చారుదేవాలయ ఆస్తిపై అక్రమంగా ఏర్పాటు చేసిన కంచెను వెంటనే తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దేవాలయ భూమిని పరిరక్షించడంతో పాటు భవిష్యత్తులో ఇలాంటి ఆక్రమణలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజా ఆస్తులు, ధార్మిక సంస్థల భూముల పరిరక్షణ విషయంలో ప్రభుత్వం రాజీ పడదని ఎమ్మార్వో మహేశ్వరరెడ్డి స్పష్టం చేశారు.

# శ్రీ మల్లేశ్వర స్వామి దేవస్థానంలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



పెండ్లిమర్రిజూన్ 21 అనంత సూర్య అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పొలతల శ్రీ మల్లేశ్వర స్వామి దేవ-స్థానంలో ఆదివారం యోగా వేడుకలను ఘనంగా నిర్వహించారు. దేవస్థాన కార్యనిర్వహణాధికారి మూడే కృష్ణ నాయక్, ఆలయ చైర్మన్ శిరిగిరెడ్డి రాజారెడ్డి ఆధ్వర్యంలో ఆలయ అన్నదాన భవన ప్రాంగణంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పాలక మండలి సభ్యులు, అర్చకులు, దేవస్థాన సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక యోగాసనాలు, ప్రాణాయామం నిర్వహించారు. కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి మూడే కృష్ణ నాయక్ మాట్లాడుతూ, నేటి ఉరుకుల పరుగుల జీవితంలో మానసిక ప్రశాంతతకు, శారీరక దృఢత్వానికి యోగా ఒక అద్భుతమైన వరమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ రోజువారీ జీవితంలో కనీసం అరగంట పాటు యోగాను అలవాటు చేసుకోవడం ద్వారా ఒత్తిడిని అధిగమించి సంపూర్ణ ఆరోగ్యంతో జీవించవచ్చని తెలిపారు. ఆలయ చైర్మన్ శిరిగిరెడ్డి రాజారెడ్డి మాట్లాడుతూ, భారతదేశం ప్రపంచానికి అందించిన అమూల్యమైన కానుక యోగా అని అన్నారు. మన ప్రాచీన ఋషులు, మునులు అందించిన ఈ గొప్ప సంప్రదాయాన్ని ప్రపంచ దేశాలు ఆదరిస్తున్నాయని పేర్కొన్నారు. నిత్యం యోగా సాధన చేయడం వల్ల రోగనిరోధక శక్తి పెరగడంతో పాటు క్రమశిక్షణ, సనాతన ధర్మం పట్ల గౌరవం పెరుగుతుందని చెప్పారు. పవిత్రమైన పొలతల క్షేత్రంలో భక్తులతో కలిసి యోగా దినోత్సవాన్ని జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమం అనంతరం పాల్గొన్న భక్తులకు దేవస్థానం తరఫున తీర్థప్రసాదాలు, అల్పాహార వసతి కల్పించారు. ఈ వేడుకల్లో ఆలయ పాలక మండలి సభ్యులు, అర్చక సా-్వములు, దేవస్థాన సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# అట్టహాసంగా పొదిలి ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం



పొదిలి జూన్ 21 అనంత సూర్య పాత్రికేయుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసా-మని సంకల్పంతో మార్కాపురం జిల్లా పొదిలి ప్రింట్, ఎలక్ట్రానిక్ మరియు వెబ్ ఛానల్ ప్రతినిధులు ఏకగ్రీవంగా ఎన్నుకున్న నూతన ప్రెస్ క్లబ్ కమిటీ ఆదివారం స్థానిక మంజునాథ కళ్యాణ మండపంలో అట్టహాసంగా ప్రమాణ స్వీకారం చేసింది. ఈ సందర్భంగా సభ్యులు నూతన కమిటీకి హర్షధ్వానాలతో స్వాగతం పలికి అభినందనలు తెలియజేశారు. సభ్యుల సహకారంతో విలేకరుల సంక్షేమం, అభివృద్ధికి కృషి చేస్తామని కమిటీ సభ్యులు మనసాక్షిగా ప్రమాణం చేశారు. ప్రెస్ క్లబ్‌కు స్థల సేకరణ చేసి, శాశ్వత భవన నిర్మాణానికి కృషి చేస్తామని అధ్యక్షుడు చప్పిడి శ్రీనివాసులు తెలిపారు. మీడియా రంగంలో విశిష్ట స్థానాన్ని సంపాదించిన కీర్తిశేషులు కె. బుగ్గలింగయ్య సేవలను ఈ సందర్భంగా స్మరించుకోవడం ఆనందంగా ఉందని సీనియర్ పాత్రికేయుడు బాజీ పేర్కొన్నారు. కమిటీకి ఎలాంటి అవసరం వచ్చినా అందుబాటులో ఉండి సరైన సూచనలు అందిస్తామని సీనియర్ పాత్రికేయులు మువ్వ వెంకటేశ్వర రెడ్డి, బండి అశోక్, నర్ర వెంకటేశ్వర రెడ్డి తెలిపారు. నూతన కమిటీలో కార్యదర్శిగా జేకే విశ్వనాథ్, ఉపాధ్యక్షుడిగా జి. కిషోర్, కోశాధికారిగా బడే, గౌరవ సలహాదారులుగా మందగిరి వెంకటేష్, మదార్ వలి తదితరులు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో పలువురు పాత్రికేయులు పాల్గొని నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.

# దళిత ఉద్యమ సీనియర్ నాయకుడు గుడిమే స్వామినాథంకు ఘన నివాళి

కడపజూన్ 21 అనంత సూర్య దళిత ఉద్యమ సీనియర్ నాయకుడు, పీడిత ప్రజల హక్కులు మరియు అభ్యున్నతి కోసం జీవితాంతం పోరాడిన గుడిమే స్వామినాథం స్మారకార్థం ఆదివారం కడప నగరంలోని ప్రెస్ క్లబ్‌లో సంతాప సభను సంతాప నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సగిలి గుర్రప్ప అధ్యక్షత వహించగా,వివిధ ప్రజా సంఘాలు, సామాజిక సంస్థల నాయకులు, ఉద్యమకారులు, మేధావులు, ప్రజాప్రతినిధులు పాల్గొని స్వామినాథంకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గుడిమే స్వామినాథం దళితులు, బడుగు, బలహీన వర్గాల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటం చేసిన గొప్ప ప్రజా నాయకుడని కొనియాడారు. సామాజిక అసమానతలు, కుల వివక్ష, అణచివేతలకు వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. పేద ప్రజల విద్య, ఉపాధి, భూమి హక్కులు, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. వ్యక్తిగత లాభాపేక్ష లేకుండా జీవితమంతా ప్రజా సేవకు అంకితం చేసిన మహోన్నత వ్యక్తిగా గుడిమే స్వామినాథం నిలిచారని అన్నారు. దళిత ఉద్యమాన్ని గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి తీసుకెళ్లడంలో ఆయన కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. సమాజంలో అణగారిన వర్గాలకు న్యాయం జరగాలన్న లక్ష్యంతో ఆయన ఎన్నో ఉద్యమాలు నిర్వహించారని, సామాజిక చైతన్యాన్ని పెంపొందించేందుకు విశేష కృషి చేశారని పేర్కొన్నారు. గుడిమే స్వామినాథం చూపిన మార్గంలో నడుస్తూ సామాజిక సమానత్వం, న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం గుడిమే స్వామినాథం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, రెండు నిమిషాల మౌనం పాటించి తమ సంతాపాన్ని తెలియజేశారు. ఆయన మరణం దళిత ఉద్యమానికి, ప్రజాస్వామ్య శక్తులకు తీరని లోటని సభలో పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జయవర్ధన్, రెవల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర కన్వీనర్ సుబ్బరాయుడు,సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి ఓబయ్య, కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ సత్తార్,ఆవారు మల్లికార్జున, సంగటి మనోహర్, జయచంద్ర, ఎమ్మార్పీఎస్ ఆంజనేయులు, సీనియర్ విలేఖరి అంజి,ఓబుళపతి, ఆర్. యన్. రాజా, బీసీ గంగులు, వెదురూరు బాబు, మాతంగి సుబ్బరాయుడు శంకర్, నాగేంద్ర, వివిధ ప్రజా సంఘాల నాయకులు, సామాజిక కార్యకర్తలు, విద్యార్థి నాయకులు, ప్రజా ప్రతినిధులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గుడిమే స్వామినాథం ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు నిజమైన నివాళి అని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్వామినాథం కుమారులు డాక్టర్ శ్యాము, రాజులు పాల్గొన్నారు.



# విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడమే హోరిజోన్ వ్యాలీ ఫ్యూచర్ స్కూల్ లక్ష్యం




## సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ప్రకాష్ బాబు

కడప జూన్ 21 అనంత సూర్య విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్ది వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసే లక్ష్యంతో హోరిజోన్ వ్యాలీ ఫ్యూచర్ స్కూల్‌ను ప్రారంభించడం అభినందనీయమని జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ప్రకాష్ బాబు పేర్కొన్నారు. చెన్నూరు మండల పరిధిలోని శేషయ్యగారిపల్లె గ్లోబల్ కాలేజ్ భవనంలో ఏర్పాటు చేసిన హోరిజోన్ వ్యాలీ ఫ్యూచర్ స్కూల్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యారంగంలో విశేష అనుభవం కలిగిన నిర్వాహకులు ఈ విద్యా సంస్థను ప్రారంభించడం స్వాగతించదగిన విషయమన్నారు. తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా, విద్యార్థుల కలలను సాకారం చేసేలా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా పిల్లలను తీర్చిదిద్దే లక్ష్యంతో ఈ విద్యా సంస్థను ఏర్పాటు చేశారని తెలిపారు. అతి తక్కువ కాలంలోనే ఈ పాఠశాల విశిష్ట గుర్తింపు పొందడంతో పాటు తల్లిదండ్రుల మన్ననలు పొందగలదనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. విద్యా సంస్థ దినదినాభివృద్ధి చెందాలని, యా-జమాన్యానికి అన్ని విధాలా విజయాలు చేకూరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చక్రధర్ రెడ్డి, ప్రిన్సిపల్ మంగబత్తల, రిమ్స్ హెచ్ఓడీ డాక్టర్ వినయ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# కుప్పంలో రైతులకు పశువుల దాణా పంపిణీ



## 50 శాతం సబ్సిడీతో ఒక్కో బస్తా 550కే అందజేత

కుప్పంజూన్ 21 అనంత సూర్య రైతుల సంక్షేమం, పాడి పరిశ్రమ అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా కుప్పం మండలం చందం గ్రామ పంచాయతీ పరిధిలో రైతులకు పశువుల దాణా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఒక్కో బస్తా ₹1,100 విలువ చేసే పశువుల దాణాను 50 శాతం సబ్సిడీపై రైతులకు కేవలం ₹550కే అందజేశారు. పశుసంవర్ధక రంగాన్ని బలోపేతం చేసి, పాల ఉత్పత్తిని పెంచే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నాయకులు తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాజగోపాల్, క్లస్టర్ ఇంచార్జ్ హైదర్ వలి, కో క్లస్టర్ ఇంచార్జ్ గాయత్రి, మొదలియార్ డైరెక్టర్ మణి, కనకరాజు, యూనిట్ ఇంచార్జ్ రాధాకృష్ణ, పంచాయతీ అధ్యక్షులు మేఘనాథం, మాజీ అధ్యక్షులు గురుస్వామి, ప్రధాన కార్యదర్శి భూపతి, బీఎల్ఏ చందు, బూత్ ఇంచార్జ్ మహేంద్ర మణి, కో బూత్ ఇంచార్జ్ బాలకృష్ణతో పాటు స్థానిక నాయకులు, రైతులు, యువత పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాడి దూడల అభివృద్ధికి సంబంధించి కృత్రిమ గర్భధారణ (ఆర్టిఫిషియల్ ఇన్సెమినేషన్) కార్యక్రమం ప్రాధాన్యతపై రైతులకు అవగాహన కల్పించారు. అధిక పాల దిగుబడి సాధించేందుకు పశు పోషణలో పాటించాల్సిన జాగ్రత్తలు, ఆధునిక పద్ధతులపై వివరించారు. రైతుల ఆదాయం పెంపు, పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో చర్యలు చేపడుతోందని నాయకులు పేర్కొన్నారు.

# కడపలో వైభవంగా ఐనీతి న్యూరో కేర్



## ప్రారంభోత్సవం

### శుభాకాంక్షలు తెలిపిన మాజీ డిప్యూటీ సీఎం ఎస్.బి. అంజాద్ భాషా

కడప జూన్ 21 అనంత సూర్య కడప నగరంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'ఐనీతి న్యూరో కేర్' ఆసుపత్రి ప్రారంభోత్సవం ఆదివారం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ డిప్యూటీ సీఎం, కడప నియోజకవర్గ సమన్వయకర్త ఎస్.బి. అంజాద్ భాషా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నూతనంగా ప్రారంభమైన న్యూరో కేర్ కేంద్రం ప్రజలకు మెరుగైన వైద్య సేవలు ఆధునిక వైద్య సదుపాయాలు అందుబాటులోకి రావడం కడప ప్రజలకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. అలాగే ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ కే. జగదీష్ బాబు మరియు డాక్టర్ వసుధలకు అభినందనలు తెలియజేస్తూ, వారి సేవలు ప్రజలకు మరింత చేరువ కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రమేష్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఇబ్రహీం మియా, తన్వీర్ తదితరులు పాల్గొన్నారు.

Editor, Published and Owned by C Hari Krishna, Published from D.no 1-3-780, Rajaka Nagar, Anantapur - 515001, Printed from NALIVELI EXPRESS PRINTERS Hno. 1-1A9T-10, Main Road, Pattikonda, Kurnool 518380, EDITOR : C HARI KRISHNA" Mobile number: 9182495405